క్లుప్తంగా

జమ్ములమ్మ ఆలయ చైర్మన్‌గా వెంకట్రాములు

గద్వాల: జమ్ములమ్మ, పరశురామ స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా వెంకట్రాములు, ఆలయ కమిటీ సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నియామక పత్రాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చైర్మన్ వెంకట్రాములుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



మల్దకల్ : ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి తమ హక్కులు కాపాడుకుంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భాస్కర్, మోశన్న అన్నారు. శుక్రవారం మల్దకల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హక్కుల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, చరణ్, తిమ్మన్న, ప్రభాకర్, యువరాజు, ఏసన్న, రాజు, వెంకటన్న, అమృత రాజు, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

శాంతినగర్ : సంక్రాంతి సందర్భంగా సంతూర్ సబ్బు వారి ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీనాగిరెడ్డి కళాశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శివశివాని పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మొదటి బహుమతి రూ.6 వేలు, రెండో బహుమతి రూ.4 వేలు, మూడో బహుమతి రూ.3 వేలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



అలంపూర్ : మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ బీఎం సంతోష్‌ను కలిసి పెండింగ్ పనులపై వివరించారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన సమస్యలైన తాగునీరు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలన్నారు. అదే విధంగా పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

ఎర్రవల్లి: గుట్టు చప్పుడు కాకుండా కోడి పందేలు నిర్వహిస్తున్న స్థావరంపై గురువారం ఇటిక్యాల పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాలు.. మండలంలోని ఎర్రవల్లి గ్రామ శివారులో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం దాడి చేసినట్లు తెలిపారు. దాడి పందెం ఆడుతున్న మహబూబ్‌బాష (మొగిలిరావులచెర్వు), చాకలి వెంకటేష్ (షాబాద్), చాకలి పరుశరాముడు (షాబాద్), అంకం రాజు (అనంతాపురం), లాల్‌బాబు (అనంతాపురం)లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వద్ద ఐదు మొబైల్స్, ఐదు బైక్‌లు, రెండు పందెం కోళ్లు, ఎనిమిది కోడి కత్తులతో పాటు రూ. 2190 నగదు స్వాధీనం చేసుకుని వాటిని సీజ్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు



ఎర్రవల్లి: మండల కేంద్రంలోని శివాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు నర్సింహస్వామి ఆధ్వర్యంలో రాత్రి కుంకుమార్చన పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

వసతులకు నోచుకోని కూడలి

- ఎర్రవల్లి చౌరస్తా మీదుగా నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికుల రాకపోకలు
- మండుటెండలో బస్సుల కోసం ఎదురుచూపు
- మహిళల బాధలు వర్ణనాతీతం



గద్వాల రోడ్డులో షాపు ఎదుట నిల్చున్న ప్రయాణికులు



ఎర్రవల్లి కూడలి

ఎర్రవల్లి: మండుటెండలో ఆర్టీసీ బస్సుల కోసం మహిళలు, చిన్నారులు రోడ్లపై నిల్చొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎర్రవల్లి చౌరస్తా నుంచి నిత్యం వేలమంది ప్రయాణిస్తున్నా ప్రభుత్వం మాత్రం బస్టాండ్ ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డుపై నిల్చొని ఆపసోపాలు పడుతున్నారు.

వేల సంఖ్యలో ప్రయాణికుల రాకపోకలు..

ఎర్రవల్లి చౌరస్తా నుంచి నిత్యం వివిధ ప్రాంతాలకు ప్రయాణించేందుకు వేల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. ముఖ్యంగా కర్నూలు, హైదరాబాద్, గద్వాల వైపు వెళ్లేందుకు బస్సుల కోసం ఎదురు చూస్తుంటారు. ఎండా, వానవస్తే ఏదైనా షాపు వద్ద వేచి చూడాల్సిందే. దీంతో షాపుల యజమానులు చీదరించుకుంటున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, విద్యార్థినుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. కనీసం మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయకపోవడంపై వారి బాధలు వర్ణణాతీతంగా ఉన్నట్లు మహిళలు వాపోతున్నారు.

ఆదాయంపైనే దృష్టి..

నిత్యం వేలాదిమంది ప్రయాణికులతో రద్దీగా ఉండే ఎర్రవల్లి చౌరస్తాలో ఆర్టీసీ బస్టాండు లేకపోవడం తీవ్ర సమస్యగా మారింది. ఆర్టీసీకి తమ ఆదాయంపై ఉన్న శ్రద్ధ ప్రయాణికుల మౌలిక వసతులను కల్పించడంలో లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కూడలిలో కనీస వసతులు కల్పించడంలో కూడా దృష్టి పెట్టడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కనీస వసతులను కల్పించాలి..



ఎర్రవల్లి కూడలిలో బస్సుల కోసం మండుటెండలో నిల్చోవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. కనీసం బస్సులు ఆగే దగ్గర నీడ కరువైంది. ఎండ తాళలేక నెత్తిన బ్యాగు పెట్టుకొని నిలబడుతున్నారు. కూర్చుందామంటే ఎలాంటి వసతి లేదు. అధికారులు స్పందించి కనీస వసతులను ఏర్పాటు చేయాలి.

– రాజాచారి, ప్రయాణికుడు.

అధికారులకు విన్నవించాం.



నిత్యం వేల మంది ప్రయాణికులతో రద్దీగా ఉండే ఎర్రవల్లి కూడలిలో కనీస వసతులు కల్పించాలని పలుమార్లు జిల్లా అధికారులకు విన్నవించాం. కానీ ఇప్పటి వరకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు. ఉన్నతాధికారులు స్పందించి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి.

– జోగుల రవి, మాజీ సర్పంచ్, ఎర్రవల్లి పంచాయతీ

పశుసంపదతో వ్యవసాయం అభివృద్ధి



వైద్యం చేస్తున్న డాక్టర్ శంకరయ్య

అలంపూర్ రూరల్ : పశుసంపదతో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని పశువైద్యుడు శంకరయ్య అన్నారు. మండల పరిధిలోని కాశీపూర్ గ్రామంలో శుక్రవారం పశువైద్య శిబిరాన్ని జిల్లా పశుగణన సంస్థ సహకారంతో పశువైద్య, సంవర్ధన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాల దిగుబడి పెంపునకు పాడి రైతులు నిత్యం పాడి పశువులకు సరైన పోషణ, పోషకాహారం అందించాలన్నారు. చూడి పశువులుకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ యుగంధర్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ సూర్యరెడ్డి, గోపాల మిత్రలు ఠాగుర్ నాయడు, చిన్న స్వాములు, ప్రసాద్‌గౌడ్, మల్లేష్, ప్రకాష్, పాడి రైతులు పాల్గొన్నారు.

పరిహారం వెంటనే చెల్లించాలి



రాజోళి : భారతమాల పథకంలో హైవే కోసం భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతులు శుక్రవారం నిరసన తెలిపారు. భారత్ మాల స్కీం ద్వారా నిర్మిస్తున్న ఈ రోడ్ల పనుల్లో భాగంగా రాజోళి శివారులోని రైతులు భూములు కోల్పోయారు. ఎకరాకు రూ.7 లక్షల రూపాయలు మాత్రమే నష్ట పరిహారం అందివ్వగా..దాని వల్ల నష్టం జరుగుతుందని రైతులు కోర్టును ఆశ్రయించారు. రెండో అవార్డు కింద మండలంలోని రైతులకు మార్కెట్ ధర, భూమి స్వభావం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని రూ.11 లక్షల రూపాయలు ఇవ్వాలని సూచించారు. దాని ప్రకారం వడ్డేపల్లి, గట్టు, తదితర మండలాల రైతులకు పరిహారం అందగా, నేటి వరకు రాజోళి మండల రైతులకు పరిహారం అందలేదు. దీంతో ఆగ్రహించిన రైతులు భారత్‌మాల పనులు జరుగుతున్న చోట నిరసన తెలిపారు. పరిహారం అందేవరకు నిరసన తప్పదని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ పి.రామ్మోహన్, ఎస్‌ఐ జగదీష్ అక్కడకు చేరుకుని రైతులతో మాట్లాడారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని భారత మాల సిబ్బందికి సూచించడటంతో రైతులు శాంతించారు.

సర్వర్ సమస్యతో నిలిచిన రిజిస్ట్రేషన్లు

అయిజ : రెండు రోజుల నుంచి సర్వర్ పనిచేయక పోవడంతో తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గుముఖం పట్టింది. శుక్రవారం నాడు 17 మంది స్లాట్ బుక్ చేసుకోగా 2 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. సర్వర్ పనిచేయకపోవడంతో 15 రిజిస్ట్రేషన్‌లు మిగిలిపోయాయి. రైతు భరోసాకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనతో కొత్తగా భూములు కొన్నవారు, బహుమతిగా స్వీకరించే వారు పొలాలను రిజిస్ట్రేషన్ చేయించేందుకు సిద్ధమయ్యారు. సర్వర్ సమస్య తీవ్రం కావడంతో రైతులు నిరుస్సాహానికి గురవుతున్నారు. రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం 5, 6, 7వ తేదిల్లో మాత్రమే అవకాశం కల్పించడంతో భూములు రిజిస్ట్రేషన్ చేయిచుకోవాల్సిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. దరఖాస్తు గడువును మరికొన్ని రోజులు పొడగిస్తే బాగుంటుందని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె



సివిల్ సప్లయ్ గోదాం వద్ద నిరసనలో హమాలీలు

అలంపూర్ : హమాలీల సమస్యలు పరిష్కరించే వరకు మెరుపు సమ్మె కొనసాగుతుందని తెలంగాణ సివిల్ సప్లయ్, జీసీసీ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పెద్ద మద్దిలేటి అన్నారు. పట్టణంలోని సివిల్ సప్లయ్ గోదాం ఎదుట తెలంగాణ సివిల్ సప్లయ్ జీసీసీ హమాలీ వర్కర్స్ యునియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హమాలీలు శుక్రవారం మూడో రోజు మెరుపు సమ్మె కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం ప్రకారం జీఓ విడదల చేయాలన్నారు. ఒప్పందం ప్రకారం అంగీకరించిన విధంగా పెరిగిన రేట్లకు అనువుగా ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్య పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 1వ తేది నుంచి మెరుపు సమ్మె చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్నయ్య.. విశ్వనాథం, కుమారి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాలటౌన్ : విద్యా అభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కలెక్టర్ సంతోష్ పిలుపునిచ్చారు. యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్షరాస్యతలో జిల్లాను అగ్రగామిగా నిలపాలన్నారు. నూతన సంవత్సరం అన్ని వర్గాల ప్రజలు మంచి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏకోపాధ్యాయ పాఠశాలలకు విద్యా వలంటీర్లను నియమించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి గోపాల్, నాయకులు కుమార్ నాయుడు, వెంకటరమణ, బీసన్న, తిలక్, రాజశేఖర్, హుస్సేన్, చక్రధర్, ఆంజనేయులు, రాముడు, చిరంజీవి నాయుడు, బయ్యన్న, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సంతోష్

శాంతినగర్ : జాగ్రత్తలు తీసుకుంటే చాలా వరకు ప్రమాదాలు నివారించవచ్చని ఎస్‌ఐ సంతోష్ అన్నారు. వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకల గ్రామంలో శుక్రవారం సాయంత్రం సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణికులు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వలన ప్రమాదాలు జరుగుతాయని .. దీంతో చనిపోయిన వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు నిత్య సాధన చేయాలి



అయిజలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ: క్రీడాకారులు నిత్యం సాధన చేసి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని తిక్కవీరేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో 'ఐపీఎల్ సీజన్-9' పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సంకాపురం రాముడు, మున్సిపల్ కౌన్సిలర్ సీ.ఎం. సురేష్, మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, సంకాపురం రాముడు, కౌన్సిలర్ సీఎం. సురేష్, వావిలాల రంగారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, పులికల్ హనుమంతు, సంకాపురం రాముడు, చాంద్ బాష, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

అలంపూర్ : నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. కర్నూల్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఎల్‌ఓసీ, చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు. అలంపూర్ మున్సిపాలిటీకి చెందిన మహ్మద్ షాలీకి వైద్య చికిత్స కోసం రూ. 3 లక్షలు, అయిజ మండలం టీటీదొడ్డి గ్రామానికి చెందిన బలరాం శెట్టికి రూ. 10,500 చెక్కు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి, రాబుబు రెడ్డి, మన్సూర్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

అలంపూర్ : పెద్దదిన్నే జాతరకు రావాలని గ్రామ పెద్దలు, అర్చకులు ఎమ్మెల్యే విజయుడుని ఆహ్వానించారు. కర్నూల్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో ఇటిక్యాల మండలం పెద్దదిన్నే గ్రామ పెద్దలు, అర్చకులు శుక్రవారం ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 9న నిర్వహించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి జాతర ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

అలంపూర్ : కర్నూల్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో ఎమ్మెల్యే విజయుడును ఎంపీడీఓలు శుక్రవారం కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు సమస్యలపై చర్చించినట్లు పేర్కొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాలటౌన్ : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. రోజువారీ స్లిప్ టెస్టుల నిర్వహణతో పాటు ఎప్పటికప్పుడు మార్కులను వారి తల్లిదండ్రులకు పంపించాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మమత, రత్నసింహారెడ్డి, కమిటీ సభ్యులు అశోక్‌కుమార్ రెడ్డి, విజయకుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక పాటించాలి...

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక తప్పసరిగా పాటించాలని ఇంటర్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రభుత్వ కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను సందర్శించారు. కార్యక్రమంలో డీఐఈఓ హృదరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట



టోర్నీ విజేతలకు బహుమతి అందజేస్తున్న జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత

గట్టు : కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నట్లు జెడ్పీ మాజీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు సరిత అన్నారు. శుక్రవారం మాచర్ల గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన తమిళనాడు జట్టుకు బహుమతి అందజేశారు. టోర్నీలో మొత్తం 36 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. బహుమతి దాతగా సరితా తిరుపతయ్య వ్యవహరించారు. విజేతకు మొదటి బహుమతిగా రూ. 50,016 అందజేశారు. ద్వితీయ బహుమతి హైదరాబాద్ జట్టుకు దాత గట్టు మాజీ సర్పంచ్ ధనలక్ష్మీ కృష్ణమూర్తి రూ.30,016, తృతీయ బహుమతిని అనంతపురం జిల్లాకు జట్టుకు దాత జెమ్మిచెడు ఆనంద్ రూ. 20,016, నాల్గవ విజేత మాచర్ల జట్టుకు దాత బాలకృష్ణనాయుడు రూ.10,016లు అందజేశారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు రాణించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గౌస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమలేష్, మాచర్ల లక్ష్మణ్, ఆరగిద్ద బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మిల్లులో బాల కార్మికుడు.. కేసు నమోదు

గద్వాల క్రైం: మైనర్‌తో బాలుడితో జిన్నింగ్ మిల్లులో పనులు చేయిస్తున్న యాజమానిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు. లేబర్ అసిస్టెంట్ అధికారి మొయిన్‌పాషా జిన్నింగ్ మిల్లుల్లో తనిఖీలు చేపట్టినట్లు తెఇపారు. ఈ నేపథ్యంలో కొండపల్లి శివారులో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర జిన్నింగ్ మిల్లులో బాల కార్మికుడితో పనులు చేయిస్తున్నారు. గుర్తించి బాల కార్మికుడిని కుటుంబ సభ్యులకు అప్పగించి, మిల్లు యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.



అలంపూర్‌లో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం




గద్వాలలో సావిత్రి పూలే జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



మల్దకల్‌లో సావిత్రి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధ్యాపకులు

మహిళల భవితకు మార్గం చూపిన గురువు

సాక్షి నెట్‌వర్క్ : దేశంలో మహిళ భవితకు మార్గం చూపిన తొలి గురువు సావిత్రిబాయి పూలే అని పలువురు నాయకులు కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా ఆమె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె జీవితం నేటి తరాలకు ఆదర్శమన్నారు. ఆమె చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో మహిళ ఉపాధ్యాయురాలు, అధ్యాపకురాళ్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణయ్య, లక్ష్మన్న, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత , ఎంఈఓ రవీంద్రబాబు, జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి , ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కేఎస్‌డీ , టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్, ఎంఈఓ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ, కేవీపీఎస్ నాయకులు వెంకటస్వామి ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, సుమిత్ర, దేవమ్మ, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్, ఆర్‌ఐ ఉదయ్‌కుమార్ , తహసీల్దార్ నరేందర్, డిప్యూటీ తహసీల్దార్ నందిని, ఆర్‌ఐలు భీంసేన్ రావు, మహేష్, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పుల్లూరు గురుకులంలో సావిత్రి బాయి పూలే వేషధారణలో విద్యార్థిని



ఇటిక్యాల తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది



రామాపురంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ నరసింహ



జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకల్లో ప్రిన్సిపాల్, విద్యార్థులు